క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

రామగిరి: మండల కేంద్రంలో శనివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటిస్తారని సర్పంచ్ మీనుగ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరగనున్న సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు.

మోడల్ పేపర్ల సాధనతో ఉత్తమ మార్కులు



మోడల్ పేపర్లు అందిస్తున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి

ధర్మవరం అర్బన్: పదో తరగతి విద్యార్థులు మోడల్ పేపర్ల సాధనతో మంచి మార్కులు సాధించొచ్చని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఆత్మీయ ట్రస్టు చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన మోడల్ పేపర్స్ అందజేశారు. ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రమావత్ రామకృష్ణ నాయక్, యోగా అసోషియేషన్ అధ్యక్షుడు గొర్ల నారాయణరెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి చెన్నా భారతి జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు త్యాగరాజు, భారతి సహకారం అందించారన్నారు. పాఠశాల ఎస్‌ఓ చంద్రకళ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం: వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కోరారు. పట్టణంలోని 32వ వార్డులో శుక్రవారం పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అందించిన పథకాలు వివరిస్తూ మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ధర్మవరానికి ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధిని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసి చూపించారని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిల్లావారి భాస్కర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనం బహూకరణ



చంద్రప్రభ వాహనానికి పూజలు చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయానికి చంద్రప్రభ వాహనం, అభిషేక పీఠాన్ని దాతలు బహూకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ కార్యనిర్వహణాధికారి బీఆర్ వెంకటేశులుకు శుక్రవారం దాతలు వీటిని అందించారు. అనంతరం దాతలతో కలసి స్వాములను వాహనాల్లో కొలువుదీర్చి పూజలు చేశారు.

చెత్త ఎత్తిన ప్రజాప్రతినిధులు



చెత్త ఊడుస్తున్న ప్రజాప్రతినిధులు

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి పురవీధుల్లోని చెత్తను ప్రజా ప్రతినిధులు తొలగించారు. మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె చేయడంతో పట్టణంలో చెత్త పేరుకుపోయింది. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పలువురు సాయి భక్తులు వీధుల్లో చెత్త చెదారం ఊడ్చి ట్రాక్టర్లలో తరలించారు. చెత్త కుప్పలు తొలగిస్తున్న తరుణంలో సమ్మె చేస్తున్న కార్మికులు తమను కాదని ఎలా తొలగిస్తారని అడ్డుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సర్ది చెప్పారు. గోకులం నుంచి విద్యాగిరి హనుమాన్ కూడలి వరకూ చెత్తను తొలగించారు. చైర్మన్ మాట్లాడుతూ 2019 ముందు 9 వేల జీతం తీసుకొంటున్న కార్మికులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొన్న తరువాత రూ.21 వేలకు పెంచిన విషయం గుర్తించుకోవాలన్నారు. విపక్షాల మాటలు విని సమ్మె చేయడం సరికాదన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్

కదిరి అర్బన్: విజయవాడలోని దాసరి నాగభూషణరావ్ భవన్‌లో శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కదిరి పట్టణానికి చెందిన రాజేంద్రప్రసాద్‌ను సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్

- 1వ తేదీ నుంచి రూ.3 వేల పింఛన్
- మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిరగారిపల్లి, పెద్దన్నగారిపల్లి, పైపేడు, మద్దన్నగారిపల్లి, చెంచుగారిపల్లి, కొండగట్టుపల్లి, కోటిరెడ్డిపల్లి, పాముదుర్తి కొట్టాల, దేవరగుడ్డపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. జనవరి 1వ తేదీ నుంచి రూ.3 వేలను మీ కొడుకు జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్నారు. సంతోషమే కదా అవ్వా అంటూ వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవుతున్నారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా మార్చారన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు దోచుకు తిన్నాయని ఆరోపించారు. ప్రతి పనికి లంచం తీసుకొనే వారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగేంద్ర, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మస్తాన్, సచివాలయ కన్వీనర్ రంజిత్‌రెడ్డి, ప్రకాష్, నాయకులు పాపయ్య, వెంకటకృష్ణ, రామచంద్ర, గంగిరెడ్డి, వెంకటేష్, రామకృష్ణ, మాధవరెడ్డి, పెరుగు మధు, సేవే నాయక్, రామాంజనేయులు, రవీంద్ర, రాజారెడ్డి, మురళీ, బాబు, అమరనాథ్‌రెడ్డి, వెంగముని, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.3.16 కోట్లతో అభివృద్ధి పనులు

ముదిగుబ్బ: కొండగట్టుపల్లి పంచాయతీలో రూ.3.16 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. గడప గడపకూ మన ప్రభుత్వ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.40 లక్షలు, గ్రామ సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షలు, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.21.80 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.20.28 లక్షలు, మనబడి నాడు–నేడు ఫేజ్–1 కింద పాఠశాలల అభివృద్ధికి రూ. 30 లక్షలు, అలాగే ఫేజ్–2 కింద రూ.83 లక్షలు, శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.3 లక్షలు, తాగునీటి వనరుల అభివృద్ధికి రూ.48.89 లక్షలు, జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటా నీటి కుళాయి, పైపులైన్లకు రూ.14.90 లక్షలు, ఉపాధి నిధులు రూ.10 లక్షలతో కల్వర్టు నిర్మాణం, కాంపౌండ్ నిర్మాణానికి రూ.3.85 లక్షలు మొత్తం రూ.316.24 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ సత్యనారాయణ, ఏఓ లక్ష్మీనరసింహులు, ఏఈఓ షరీఫ్, డాక్టర్ నాగేంద్ర నాయక్, వైస్ ఎంపీపీలు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు పాపయ్య, మురళీ, అమరనాథ్‌రెడ్డి, వెంకటేష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పర్యటన

తాడిమర్రి: దాడితోట, చిల్లకొండయ్యపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పర్యటిస్తారని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడితోటలో ఉదయం 7:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమై.. చిల్లకొయ్యపల్లిలో ముగుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రూ.1.5 లక్షల సీఎం సహాయనిధి చెక్కు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రికి చెందిన మాధవరెడ్డికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం తన స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల మాధవరెడ్డి టెంకాయ చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తూ కిందపడటంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నాడు. సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.1.5 లక్షలు మంజూరు చేసింది. ఈ చెక్కును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా మాధవరెడ్డి తల్లి సుబ్బమ్మ, సోదరుడు కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

‘వైఎస్సార్ జలకళ’తో రైతులకు భరోసా



రైతులకు మోటార్లు, పైపులు, విద్యుత్ పరికరాలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మద్దివారిగొంది మాజీ సర్పంచ్ ఆదిబయన్న తోటలో శుక్రవారం వైఎస్సార్ జలకళ పథకం కింద డ్వామా ఆధ్వర్యంలో మండలంలోని 16 మంది రైతులకు మంజూరైన రూ.26 లక్షలు చేసే విద్యుత్ మోటార్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ‘వైఎస్సార్ జలకళ’తో రైతులకు భరోసా లభిస్తోందన్నారు. కులం, మతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నామన్నారు. అందులో భాగంగా భూమి ఉన్న రైతులకు ప్రభుత్వమే ఉచితంగా బోరు వేయించి 10 హెచ్‌పీ మోటరు, 650 మీటర్ల పైప్‌లైన్, విద్యుత్ పరికరాలను రైతులకు అందించిందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వమే ఖర్చులు భరిస్తోందని వెల్లడించారు. గత టీడీపీ వ్యవసాయం దండగా అని రైతులకు పట్టించుకోలేదన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్ రైతు భరోసా నుంచి ఉచితంగా బోరు వేయించి మోటార్లను అందించి రైతు పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, బుక్కే రవీంద్రానాయక్, డ్వామా ఏపీడీ శివశంకర్, ఎంపీపీలు అమర్‌నాథ్‌రెడ్డి, తాతం జగన్మోహన్, ఈటె రాము, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహగౌడ్,ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, మాజీ సర్పంచ్ ఆదిబయన్న, గృహసారథి ఖాజా, వ్యవసాయ డైరెక్టర్లు పుల్లారెడ్డి, శ్రీనునాయక్, డ్వామా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదలందరికీ లబ్ధి



పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

ధర్మవరం: జగనన్న పాలన ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట పండిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 33వ వార్డులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేదలు ఉండకూడదనే ఉద్దేశంతో జగనన్న కాలనీల్లో ఇళ్లు కట్టిస్తున్నారన్నారు. ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా పథకాల డబ్బు జమ అవుతున్నాయంటే ప్రజలే ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఈ పథకాలు మళ్లీ రావాలంటే జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్ విడుదల చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఇంటింటా తిరుగుతూ జగన్ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, చింతా మారుతి, బాలం ఓబులమ్మ, గజ్జల శివ, వార్డు ఇన్‌చార్జ్‌లు బడన్నపల్లి కేశవరెడ్డి, చిల్లావారి భాస్కర్‌రెడ్డి, చెలిమి పెద్దన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



కదిరిఅర్బన్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్



తాడిమర్రిలో టాస్ ఎగురవేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



బత్తలపల్లి మండలం అప్పరాచెరువులో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

తాడిమర్రి/బత్తలపల్లి/కదిరి అర్బన్: తాడిమర్రి సచివాలయం–2 పరిధిలోని మోదుగులకుంట, శివంపల్లి, బంగారంపేట, మద్దులచెర్వు గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం జట్టుకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, పీడీ వేణుగోపాల్, పీఈటీ ప్రతాప్ పాల్గొన్నారు. బత్తలపల్లి మండలంలోని అప్పరాచెరువు ప్రాథమిక పాఠశాలలో గురువారం కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, సర్పంచ్ శారదమ్మ తదితరులు పాల్గొన్నారు. కదిరి మండల పరిధిలోని రాచువారిపల్లితండాలో ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, కార్యదర్శి వనజ, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైద్య చికిత్సలకు ఆర్థికసాయం

ముదిగుబ్బ: మండల పరిధిలోని కోటిరెడ్డిపల్లి చెందిన రఘునాథరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య చికిత్సల కోసం రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, రంజిత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నరసింహుడు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటించారు. పుట్టపర్తి రూరల్ మండలం బత్తలపల్లికి చెందిన నాగరాజు కుమారుడు వినయ్ ఉరేసుకుని మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మాధవరెడ్డి కుమార్తె జ్ఞానేశ్వరి ఫిట్స్‌తో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన డీలర్ శంకర్‌నాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొట్లపల్లికి చెందిన కంచిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చారు. రెండు రోజుల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన రామలక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. గాయపడిన నారాయణమ్మ, రమాదేవి, కిష్టమ్మ, కమలమ్మ, పద్మావతి, నాగరత్నమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిడిమామిడికి చెందిన గంగప్ప, మండల కో–ఆప్షన్ సభ్యుడు మాబుసాహెబ్ తండ్రి నాగప్ప మృతి చెందడంతో వారిని పరామర్శించారు. కత్తివారిపల్లికి చెందిన వడ్డే వెంకటరాముడు, శీకివారిపల్లి సంజీవప్ప, పెడపల్లి వార్డు మెంబర్ నరసింహులు మనుమడు కౌషిక్, కంసల నాగేంద్ర కుమారుడు సంతోష్‌కుమార్ మృతి చెందడంతో ధైర్యం చెప్పారు. ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ రంగన్న, మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, మాజీ కన్వీనర్ గంగాద్రి, సర్పంచ్ కుల్లాయిరెడ్డి, భాస్కర్, తిరుపాల్ నాయక్, బాలు, నంజిరెడ్డి పాల్గొన్నారు.

ఓడీచెరువు: తంగేడుకుంటలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు చింతావెంకటేశ్ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ ఫర్వీన్ భాను, మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జే రత్నాకర్‌తో ఎమ్మెల్యే దుద్దుకుంట భేటీ



ఆర్‌జే రత్నాకర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం రాత్రి శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. నియోజకవర్గంలోని 193 చెరువులను హంద్రీ–నీవా ద్వారా నీటిని నింపే కార్యక్రమానికి రూ.864 కోట్లతో పాలన అనుమతులు మంజూరు కావడంతో అభినందనలు తెలిపారు. సంక్రాంతికి జరిగే భూమి పూజ కార్యక్రమానికి ఆర్‌జే రత్నాకర్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సత్యసాయి ట్రస్ట్ ఇస్తున్న సహకారంపై కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల వీరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ చేస్తున్న దుష్ప్రచారాలకు చెక్ పెట్టినట్లయింది.

మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

ధర్మవరం: మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేశారు. పింఛన్లు రూ.3 వేలు పెంచినందుకు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో జేఏఓ శ్రీనివాసులు బడ్జెట్ అంశాలను చదివి వినిపించారు. 2023–24 సంవత్సరానికి రూ.50,71,98,840 బడ్జెట్ అంచనాలు రూపొందించగా మిగులు బడ్జెట్ రూ.5,28,67,510 ఉన్నట్లు తెలిపారు. 2024–25 సంవత్సరానికి రూ.76,82,34,259 బడ్జెట్ అంచనాలు రూపొందించగా.. మిగులు బడ్జెట్ రూ.1,34,38,263 అంచనా వేశారు. అనంతరం చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి అందరూ మరింత సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇప్పటికే గత కౌన్సిల్ కంటే మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలో నిరాశ్రయుల కేంద్రాల్లో తక్కువ మందే ఉన్నారని వాటికి రూ.16.50 లక్షల బడ్జెట్ అవసరమా అని ఆ కేంద్రాల పర్యవేక్షణ కూడా లేదని 24వ వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ.. కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. 4వ వార్డు కౌన్సిలర్ జేసీబీ రమణ మాట్లాడుతూ.. పట్టణంలో శ్మశాన వాటిక సమస్య ఉందని గతంలో గూడ్స్‌షెడ్ కొట్టాల వద్ద చూసిన స్థలంలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ షేక్ షంషాద్‌బేగం, మేనేజర్ ఆనంద్, ఏఈలు ప్రతాప్, హరీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

బత్తలపల్లి: స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో శుక్రవారం ఏపీటీఎఫ్ కొత్త సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఎంఈఓ సుధాకర్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విద్యా సంస్కరణలు, పథకాలను వందశాతం అమలు చేయాలన్నారు. మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. మండల గౌరవాధ్యక్షుడు నాగరాజు, అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి నాగశేషణ, జిల్లా కౌన్సిలర్లు నాగేశ్వరయ్య, వెంకటనారాయణ, శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు తిమ్మప్ప, నారాయణస్వామి పాల్గొన్నారు.

రామగిరి: మండల కేంద్రంలో ఏపీటీఎఫ్ డైరీని ఎంఈఓలు మున్వర్‌బాషా, శ్రీనివాసులు శుక్రవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 76 ఏళ్లవుతోందని, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ ప్రగతి కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోనంకి అశోక్‌కుమార్, నరసింహులు, బయన్న, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, బాలరాజు, ముత్యాలన్న, మల్లికార్జున పాల్గొన్నారు.

ఓడీచెరువు: స్థానిక డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సర్కిల్‌లో శుక్రవారం ఎస్కేయూ పాలకమండలి సభ్యుడు కొమ్ము భాస్కర్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ ఫర్వీన్ భాను, మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివశంకర్ రెడ్డి, సర్పంచు గోవిందు పాల్గొన్నారు.

వేదమంత్రాలతో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట




ప్రతిష్టించిన పంచముఖి ఆంజనేయస్వామి, నాగదేవతల విగ్రహాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెలిమి వద్ద శుక్రవారం సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, నాగదేవత విగ్రహ ప్రతిష్టను వేదమంత్రాల నడుమ నిర్వహించారు. ఉదయం కలశ పూజ, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, అలంకరణ అష్టోత్తర నామ పూజలు, ప్రాతఃదీక్ష హోమం, శేష హోమాలు, కలశ ఉద్వాసన దేవత దృష్టి దర్పణ, గోదర్శన జ్వాల, బలిహరణ, కుసుమండక్షేదన పూజలు చేపట్టారు.

వరి పొలాల పరిశీలన

ముదిగుబ్బ: మండల పరిధిలోని చిగిచెర్ల వద్ద శుక్రవారం తెగుళ్లు సోకిన వరి పంటను జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, ఏఓ ముస్తఫా పరిశీలించారు. అధిక ఉష్ణోగ్రత పరిస్థితుల కారణంగా ఎర్రనల్లి ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. నల్లి నివారణకు ఎకరాకు స్పైరో మెసిఫెన్ 200 ఎంఎల్ లేదా ఓమైట్ 400 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగో దోమపోటు ఉన్న పొలాల్లో బుప్రోఫెసిన్ లీటరు నీటికి 320 ఎంఎల్ చొప్పున కలుపుకుని పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు భార్గవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: కనగానపల్లి మండలంలోని చంద్రాచెర్లకు చెందిన టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాప్తాడులో జరిగిన సమావేశం అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాయపాటి గంగన్న, నాగులప్ప, చిన్న నరసింహులు, గురుకాని సుబ్బమ్మ, బండి నారాయణ స్వామి, రామపాటి రాజగోపాల్, అక్కులప్ప, బొగినేని వారాదప్ప తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపుల నరసింహగౌడ్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, మండల ఎన్నికల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది పాల్గొన్నారు.

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

బత్తలపల్లి: మండలంలోని కాటమకుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మా వెంకటనారాయణరెడ్డి (69) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, గ్రామానికి చెందిన నాయకులు బయపరెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.